# భారత దేశ
## పక్షుల స్థితి 2020

15000కు పైగా పక్షివీక్షకులు తెలియజేసిన భారతదేశ పక్షుల స్థితి



RAMESH DESAI

### ఈ నివేదిక ఏమి తెలియజేస్తుంది ?

- ఇది భారతదేశానికి చెందిన 867 పక్షిజాతుల పరిరక్షణ స్థితి మరియు దీర్ఘకాలిక, ప్రస్తుత మార్పులు, అలాగే విస్తరణ పరిధి యొక్క పరిమాణపు అంచనా
- ఇది 15 వేల మంది పక్షివీక్షకులు "ఇబర్డ్" వేదికగా సమర్పించిన 1 కోటిపైబడిన పరిశీలనలపై ఆధారితమైనది

### కొంత శుభవార్త

- గడిచిన 25 సంవత్సరాలలో 126 పక్షిజాతులలో స్థిరత్వం లేదా పెరుగుదల
- మనకు ఎంతో ఆప్తులైన పిచ్చుకలు మరియు నెమళ్ళ పరిస్థితి బాగుంది
- ప్రపంచవ్యాప్తంగా సమీప భవిష్యత్తులో అంతరించే ప్రమాదం ఎదుర్కొంటున్న నల్లతల కంకణం మరియు పాము బాతుల యొక్క సంఖ్య స్థిరంగా లేక కొద్దిగా పెరుగుతుండడం వల్ల వీటి పరిరక్షణ వర్గీకరణ మన దేశంలో "తక్కువ ప్రమాదకర" స్థాయికి మార్చబడినది

### ఆందోళనకర స్థితికి కారణాలు

- వేటాడి జీవించే పక్షులు, వలస వచ్చే తీరప్రాంత పక్షులు మరియు పశ్చిమ కనుమలలో మాత్రమే నివసించే పక్షిజాతుల సంఖ్యలో గణనీయమైన తరుగుదల
- సాధారణంగా కనిపించే పక్షిజాతులైన చిన్న కుంకుమ పూజిత్త, పచ్చకాళ్ళ ఉల్లంకి మరియు భరద్వాజ పక్షుల సంఖ్యలో కూడా తగ్గుదల
- వెన్నెముక లేని జీవులను తినే పక్షిజాతుల సమూహం యొక్క సంఖ్యలో కూడా తరుగుదల

## స్థితి అంచనాలు

వివిధ వర్గాల పక్షిజాతుల సంఖ్య, సంవృద్ధత పోకడలు మరియ విస్తరణ పరిధియొక్క పరిమాణాన్ని పరిగణనలోకి తీసుకొని పక్షిజాతులను వివిద పరిరక్షణ ఆందోళన స్థితి వర్గాలలో పెట్టడం జరిగింది

| ◀ ఎక్కువ ఆందోళనకరమైన స్థితి | ఎక్కువ క్షీణత | ఒక మోస్తరు క్షీణత | స్థిరమైన | ఒక మోస్తరు పెరుగుదల | ఎక్కువ పెరుగుదల | తక్కువ ఆందోళనకరమైన స్థితి ▶ |
|---|---|---|---|---|---|---|
| దీర్ఘకాలిక మార్పు | 58 | 77 | 114 | 5 | 7 | |
| ప్రస్తుత మార్పు | 72 | 44 | 9 | 6 | 15 | |

| ◀ ఎక్కువ ఆందోళనకరమైన స్థితి | బాగా పరిమితమైన | పరిమితమైన | ఒక మోస్తరైన | ఎక్కువ | బాగా ఎక్కువ | తక్కువ ఆందోళనకరమైన స్థితి ▶ |
|---|---|---|---|---|---|---|
| పరిధి యొక్క పరిమాణం | 27 | 152 | 396 | 176 | 104 | |



MANJULA DESAI

Red-necked Falcon

### పరిరక్షణ ఆందోళన

| | |
|---|---|
| అధికమైన | 101 |
| ఒక మోస్తరు | 319 |
| తక్కువ | 442 |

## సిఫార్సులు

### విధాన రూపకర్తలు మరియు నిర్వాహకులు

- ఈ నివేదికలోని పరిరక్షణస్థితి అంచనాలను ఉపయోగించి ప్రపంచవ్యాప్త అంచనాలను నవీకరించడం
- పరిరక్షణ స్థితి ఆందోళనకరంగా ఉన్న జాతులు మరియు వాటి నివాసప్రాంతాల పరిరక్షణ కోసం జరుగుతున్న ప్రయత్నాలకు నిధులు సమకూర్చడం
- పౌర శాస్త్రవేత్తలు మరియు పరిశోధకులు చేస్తున్న ప్రయత్నాలకు సహకారం అందించడం

### పరిశోధకులు

- పరిశోధకులు మరియు సామాన్య ప్రజల మధ్య పరస్పర సహకారాన్ని ప్రోత్సహించడం
- నిర్లక్ష్యానికి గురైన పక్షిజాతులను లోతుగా అధ్యయనం చేయడానికి ప్రయత్నాలు ప్రారంభించడం
- పక్షిజాతుల క్షీణతకు కారణాలు అన్వేషించడం

### సామాన్య ప్రజాసహకారం

- చూసిన పక్షులను నమోదు చేసి వివరాలను ప్రజావేదికలలో నమోదు చెయ్యడం
- పక్షుల వీక్షణం తక్కువగా ఉన్న ప్రాంతాలలోని సమాచార అంతరాన్ని పూరించడానికి సహాయపడటం
- పక్షివీక్షణ సందేశాన్ని విస్తరించడం మరియు ప్రాంతీయ పర్యవేక్షణ ప్రయత్నాలను ప్రారంభించడం


**Translated by:**
Ramana Kumar Kandula and Chandu Bandi